జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# అణగారిన వర్గాల గొంతుక మందకృష్ణ మాదిగ

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ

-మూడు దశాబ్దాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోల్ల నరసింహ మాదిగ

-ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 07 (జర్నలిస్ట్ డైరీ) :**
షాద్‌నగర్: ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పెంటనోల్ల నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆధునిక భారతదేశంలో అణగారిన వర్గాల గొంతుకగా మందకృష్ణ మాదిగ నిలిచారని, మూడు దశాబ్దాలుగా రాజీలేని ఉద్యమాన్ని నడిపి ఎస్సీ వర్గీకరణ సాధనలో చారిత్రాత్మక విజయాన్ని అందించారని అన్నారు.
ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడిందని పేర్కొన్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత చికిత్స, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ--ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సంక్షేమం, మహిళలపై నేరాల నివారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అనేక ప్రజా సమస్యలపై ఉద్యమించి ఫలితాలు సాధించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని, విద్య, విజ్ఞానం, పోటీ పరీక్షలపై దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పీడిత వర్గాల ఐక్యతతో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఫరూఖ్‌నగర్ అధ్యక్షుడు జోగు నాగభూషణం మాదిగ, నియోజకవర్గ నాయకులు బొబ్బిలిగామ పాండు మాదిగ, నాగర్‌కుంట మహేందర్ మాదిగ, కల్లపల్లి బాలరాజు మాదిగ, జనిగే శ్రీశైలం మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎర్ర సురేష్ మాదిగ, దక్కలి హక్కుల పోరాట సమితి నాయకులు రత్నం దక్కలి, డాకూరి సుజాత దక్కలి, సంగం నరహరి మాదిగ, సంగం శ్రీను మాదిగ, రవి మాదిగ, అడ్వకేట్ లింగారం లక్ష్మయ్య, వీహెచ్‌పీఎస్ నాయకులు మల్లేష్, వెంకటేష్, మహిళలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 07 (జర్నలిస్ట్ డైరీ) :**
మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో సీతారాంను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గిరిజన రాష్ట్ర నాయకులు రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, డాకం మనీష్, ముబారక్ అలీ ఖాన్, బాలు నాయక్, రోమియో రమేష్, నాని, లింగాడిగూడ ఉప సర్పంచ్ అశోక్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం రాళ్లతో బట్టలు ఊడదీసి కొట్టి చంపాలని ప్రజలను ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం శాంతి భద్రతలకు వివాదం కల్పించేలా ఉన్న అతని చర్యలపై పోలీసులు కేసులో నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. శాంతియుత వాతావరణం లో ఉన్న ఈ ప్రాంతాన్ని తన మాటలు ప్రసంగాలతో రెచ్చగొడుతూ సాక్షాత్తు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నే చంపాలని టార్గెట్ గా పెట్టుకుని రెచ్చగొట్టిన తీరు అప్రజా స్వామీ కమని ఇలాంటి చర్యలు రాజకీయాల్లో సరికాని వారు పేర్కొన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలతో అందరినీ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ విషయంలో వ్యవహరించిన తీరు ఆక్షేపనియమని దీని ద్వారా కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైందని కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యాఖ్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయమై స్థానిక సీఐ సీతారాంను వివరణ అడుగగా ఫిర్యాదు అందిందని ఆయన స్పష్టం చేశారు.


# ఆడిషనల్ కలెక్టర్ కే శ్రీనివాస్ (లోకల్ బాడీస్) ఉత్తర్వులను బేఖాతరు చేసిన షాద్ నగర్ మునిసిపల్ కమిషనర్ ?

- మున్సిపల్ కమిషనర్ కు వ్యతిరేకంగా మునిసిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాతో నిరసనకు దిగిన ఆర్ఎన్ రాము.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 07 (జర్నలిస్ట్ డైరీ) :**
షాద్ నగర్ చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి, అనేక మంది మృత్యు వాత పడిన ఘటనలు అనేకం. ఈ ప్రమాదాలను చూసి చలించి పోయిన షాద్ నగర్ పట్టణ వాసి ఆర్ఎన్ రాము చౌరస్తా ను విస్తీర్ణ చేసి ప్రజల ప్రాణాలుకాపాడమని ఒక్కడే వంటరిగా పోరాటం చేస్తున్నాడు. అన్ని శాఖల అధికారుల ను , ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 10, 2026 నాడు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కే శ్రీనివాస్ (లోకల్ బాడీస్) షాద్ నగర్ మునిసిపల్ కమిషనర్ కు లేక రాసినట్లు చౌరస్తా ఉద్యమ కారుడు ఆర్ఎన్ రాము తెలిపారు. ఆ లేఖలో గత అనేక సంవత్సరాలుగా చౌరస్తాలో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని తెలుపుతూ.. పరిగి నుండి షాద్ నగర్ వరకు రోడ్ విస్తరణకు 554.00 లక్షల రూపాయలు మంజూరు అయినట్లుగా రంగారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి ఈఈ తెలిపారని , తక్షణమే షాద్ నగర్ లో రోడ్ ను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.
కానీ ఆనాటి నుండి నేటి వరకు సుమారు 5 నెలలు గడుస్తున్నా మునిసిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం, అడిగిన ప్రతీసారి చూస్తున్న అనే సమాధానం ఇస్తూ కాలయాపన చేస్తునారని ఆర్ఎన్ రాము ఆరోపించారు. కమిషనర్ కు ప్రజల ప్రాణాలంటే విలువ లేదని, కనీసం పై అధికారులు చెప్పింది కూడా చేయకుండా రాజకీయ నాయకులకు అనుకూలంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీనికి నిరసనగా మునిసిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద జాతీయ జెండాతో నిరసన తెలిపినట్లు ఆర్ఎన్ రాము తెలిపారు. ప్రజలకు ఉపయోగం లేని కమిషనర్ మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు.

# రాంపల్లి శ్రీ భవానీ నాగలింగేశ్వరాలయంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ.....



**నాగారం, జూలై 7:-(జర్నలిస్ట్ డైరీ)**
రాంపల్లిలోని శ్రీ భవానీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం 8వ తేదిన ఆలయం తరుపున విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డి మంగళవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు దేవాలయం తరపున 2000 మంది పిల్లలకి నాగారం మున్సిపాలిటీలో గల హై స్కూల్ ప్రైమరీ స్కూల్ మరియు రాంపల్లి లో గల హై స్కూల్ ప్రైమరీ స్కూల్ పిల్లలకి దేవాలయం తరపున నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీసర ఎమ్మార్వో హాజరై బుక్స్ పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని శ్రీ భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డి కోరారు.

# నా పేరుతో నకిలీ ఫిర్యాదు చేశారు మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ ఆవేదన

నకిలీ సంతకంతో ఫ్రోజరీ చేసిన దుండగులు వికారాబాద్



**(జర్నలిస్ట్ డైరీ) జులై 07**
హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి జూన్ 8, 2026న తన పేరు, నకిలీ సంతకంతో అపరిచిత వ్యక్తులు అక్రమంగా ఒక ఫిర్యాదును సమర్పించారని వికారాబాద్ జిల్లా, నవాబ్‌పేట్ మండలం, అక్నాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ జి. గోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఫిర్యాదుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తన అనుమతి లేకుండా, పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా తన గుర్తింపును దుర్వినియోగం చేస్తూ ఈ నకిలీ పత్రాన్ని సృష్టించారని పేర్కొన్నారు. ఈ ఫోర్జరీ వ్యవహారంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇప్పటికే నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో, ఎక్సైజ్ శాఖ అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో తన పేరుతో వచ్చే ఎలాంటి లేఖలు లేదా ఫిర్యాదులనైనా నమ్మే ముందు వాటి నిజానిజాలను పూర్తిగా ధృవీకరించుకోవాలని ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, మీడియాకు విజ్ఞప్తి చేశారు.

# నవాబుపేట మండల సర్పంచిల సంఘం అధ్యక్ష ఎన్నిక

నవాబుపేట్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా కొండల్ యాదవ్



**వికారాబాద్ (జర్నలిస్ట్ డైరీ) జులై 7 –**
నూతన సర్పంచ్ లు, మండల నూతన సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచ్ లు సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా కావలి కొండయ్య యాదవ్,మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని నూతన సర్పంచ్‌లందరూ కలిసికట్టుగా కావలి కొండయ్య యాదవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.
నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల మధ్య సమన్వయం పెంచడం, మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవడం ఈ ఆత్మీయ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం.తనను సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుణ్ణిగా ఎన్నుకున్నందుకు కొండయ్య యాదవ్ తోటి సర్పంచ్‌లకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండల అభివృద్ధికి శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# తెలుగు విశ్వవిద్యాలయంలో ఆరో రోజు రిలే నిరాహార దీక్షలు



**హైదరాబాద్: (జులై 07) జర్నలిస్ట్ డైరీ.**
తెలుగు విశ్వవిద్యాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి క్యాంపస్ లో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న నిరసన కార్యక్రమాలు నిర్వహించారు."వీసీ డౌన్ డౌన్", "రిజిస్ట్రార్ డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
అనంతరం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లతో సమావేశమైన విద్యార్థులు తమ డిమాండ్లను వివరించారు. ముఖ్యంగా, ఆద్యకళ పేరుతో ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో ఉంచిన జయధీర్ తిరుమలరావు వ్యక్తిగత వస్తువులను వెంటనే తొలగించాలని కోరారు.విద్యార్థుల ఆందోళనపై స్పందించిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లు పరిపాలనా అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై చర్చించి త్వరలోనే అధికారిక నిర్ణయాన్ని వెల్లడిస్తామని హామీ ఇచ్చారు.అయితే, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో-కన్వీనర్ కమల్ సురేష్, రాష్ట్ర యూనివర్సిటీస్ కో-కన్వీనర్ గంధం నరేందర్, విద్యార్థి నాయకులు హరీష్, గోపాల్, రాహుల్, నర్సప్ప, గోపాల్, ప్రొఫెసర్లు సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేష్, సుజాత, జయశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

